# కాస్మోకాన్ 2025 ఘనంగా ప్రారంభోత్సవం

**హైదరాబాద్, (శుభోదయం న్యూస్):**

చైతన్య భారతీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌లో అక్టోబర్ 10 నాడు కాస్మోకాన్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.చైతన్య ఆస్ట్రా ౦ సీబీఐటీ ఏరోస్పేస్ క్లబ్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరగనున్న జాతీయ స్థాయి అంతరిక్ష మరియు సాంకేతిక ఉత్సవంకు ఈ కార్యక్రమం ఆరంభ వేడుకగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా (వర్చువల్‌గా) రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి విభాగం (డిడిఆర్ మరియు డి ) కార్యదర్శి మరియు డీఆర్‌డీఓ చైర్మన్ డా. సమీర్ వి. కామత్ గారు, అలాగే గౌరవ అతిథిగా డా. ఆర్. వి. హర ప్రసాద్, డైరెక్టర్ జనరల్, డీఆర్‌డీఓ (నావల్ సిస్టమ్స్ అండ్ మెటీరియల్స్) విచ్చేశారు.ఈ కార్యక్రమానికి ప్రొ. సి. వి. నరసింహులు, ప్రిన్సిపల్, సీబీఐటీ, వైస్ ప్రిన్సిపల్స్, డైరెక్టర్లు, విభాగాధిపతులు, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు మరియు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు హాజరయ్యారు.కాస్మోకాన్ 2025 కన్వీనర్ మరియు చీఫ్ కోఆర్డినేటర్ శ్రీ ఆకాశ్ కోటి, ఆస్ట్రా అధ్యక్షుడు శ్రీ టి. జై సాయి దీపేష్, మరియు ఉపాధ్యక్షుడు శ్రీ యు. హర్షిత్ వర్మ కార్యక్రమ వేదికపై పాల్గొన్నారు.ప్రిన్సిపల్ ప్రొ. సి. వి. నరసింహులు స్వాగత ప్రసంగంలో సంస్థ సాధించిన విజయాలు మరియు పరిశోధన, నవీనత పట్ల సంస్థ నిబద్ధతను వివరించారు.శ్రీ ఆకాశ్ కోటి, తన అనుభవాన్ని పంచుకుంటూ, కాస్మోకాన్ 2025 విజయవంతమైన




నిర్వహణలో బృందం చేసిన కృషిని ప్రస్తావించారు.ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. రాహుల్, ఆస్ట్రా క్లబ్ స్థాపన నుండి ఇప్పటివరకు చేసిన ప్రయాణాన్ని వివరిస్తూ, దాని అభివృద్ధి మరియు సాధించిన మైలురాళ్లను వివరించారు.ఉపాధ్యక్షుడు శ్రీ యు. హర్షిత్ వర్మ, క్లబ్ సాధించిన పోటీలు, ప్రాజెక్టులు మరియు సాంకేతిక కార్యకలాపాలపై వివరించారు.డా. రవి, గత రెండు సంవత్సరాలలో క్లబ్ సాధించిన సాంకేతిక పురోగతులను మరియు విజయాలను ఉటంకించారు.గౌరవ అతిథి డా. ఆర్. వి. హర ప్రసాద్, రక్షణ సాంకేతిక రంగంలో పరిశోధన, ఆవిష్కరణ మరియు నాయకత్వంపై తన విలువైన ఆలోచనలను పంచుకున్నారు. తన వృత్తి జీవితానుభవాలను వివరించి, విద్యార్థులతో స్ఫూర్తిదాయకమైన పరస్పర చర్చ నిర్వహించారు.ఆయన విద్యార్థులను విజ్ఞాన శాస్త్రం మరియు సాంకేతిక రంగాలలో అత్యుత్తమత సాధించే దిశగా ప్రేరేపించారు.కార్యక్రమం చివరలో శ్రీ టి. జై సాయి దీపేష్, అధ్యక్షుడు, ఆస్ట్రా, ధన్యవాద ప్రసంగం అందిస్తూ, ప్రముఖ అతిథులు, అధ్యాపకులు, నిర్వాహక కమిటీ మరియు వాలంటీర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విధంగా కాస్మోకాన్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# సీబీఐటీ ఎంసీఏ విద్యార్థుల పరిశ్రమ సందర్శన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, హైదరాబాద్

**హైదరాబాద్, (శుభోదయం న్యూస్):**

చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , గండిపేట, హైదరాబాద్‌లోని మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసీఏ) విభాగానికి చెందిన మూడవ సెమిస్టర్ విద్యార్థులు మరియు అధ్యాపకులు, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ హైదరాబాద్ ను పరిశ్రమ అనుభవ కార్యక్రమంలో భాగంగా సందర్శించారు.ఈ సందర్శన ద్వారా విద్యార్థులు రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీలు, ఉపగ్రహ డేటా ప్రాసెసింగ్, భౌగోళిక సమాచార వ్యవస్థలు వంటి సాంకేతిక పరిజ్ఞానాలపై ప్రాయోగిక అవగాహన పొందారు.సందర్శన సందర్భంగా నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ శాస్త్రవేత్తలు మరియు సాంకేతిక నిపుణులు విద్యార్థులతో పరస్పర చర్చలు జరిపి, భారత అంతరిక్ష ఆధారిత భూమి పరిశీలన కార్యక్రమాలు డేటా సేకరణ పద్ధతులు, విశ్లేషణా సాధనాల గురించి వివరించారు. ఈ సాంకేతికతలు వ్యవసాయ పర్యవేక్షణ, పట్టణ ప్రణాళిక, విపత్తు నిర్వహణ, సహజ వనరుల మ్యాపింగ్ వంటి జాతీయ అభివృద్ధి కార్యక్రమాలలో ఎలా ఉపయోగపడుతున్నాయో విద్యార్థులకు తెలియజేశారు.ఈ ఇంటరాక్టివ్ సెషన్ ద్వారా విద్యార్థులు డేటా అనలిటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ఉపగ్రహ డేటా విశ్లేషణలో ఎలా అన్వయిస్తున్నారో, మరియు కంప్యూటేషనల్ టెక్నాలజీలు వాస్తవ ప్రపంచ డేటా నుండి అర్థవంతమైన



విశ్లేషణలను ఎలా ఉత్పత్తి చేస్తున్నాయో తెలుసుకున్నారు.ఈ సందర్శనను డా. జి. ఎన్. ఆర్. ప్రసాద్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్, సీబీఐటీ మరియు ఎంసీఏ విభాగ అధ్యాపకులు సమన్వయం చేశారు. విభాగాధిపతి డా. బి. ఇందిరా ఈ విలువైన శిక్షణాత్మక కార్యక్రమం నిర్వహణలో కృషి చేసిన బృందాన్ని అభినందించారు.సంస్థ ప్రిన్సిపాల్ ప్రొ. సి. వి. నరసింహులు ఈ పరిశ్రమ సందర్శనను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరింపజేస్తాయని మరియు విద్యా పరిశ్రమ అనుబంధాన్ని బలపరుస్తాయని అన్నారు.

# బీసీ రిజర్వేషన్ వ్యతిరేకుల దిష్టిబొమ్మ దహనం





**తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్( శుభోదయం న్యూస్):**

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టే ను నిరసిస్తూ బీసీ వ్యతిరేఖుల దిష్టిబొమ్మను జిల్లా కేంద్రం మున్సిపాల్ ఆవరణలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహము నుండి ర్యాలీగా బయలుదేరి నిజాంసాగర్ చౌరస్తా వద్ద దహనం చేసి ఆందోళనల నిర్వహించండి జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,బీసీ రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేరిస్తే న్యాయపరమైన అవరోధాలు ఉండేవి కావు అని అన్నారు.బీసీ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలన్నీ డ్రామాలాడుతున్నాయి.ఒక పార్టీ మీద ఇంకొక పార్టీ నెపం నెట్టడమే తప్ప బీసీలకు నిజమైన మద్దతు ఇవ్వడం లేదన్నారు.స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కింది నుంచి పై కోర్టుల వరకు బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి కోర్టులను వేదికగా చేసుకుని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం ఆరోపించారు.బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ ఆమోదించి ఉంటే రాష్ట్ర హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై స్టే వచ్చే అవకాశం లేదని ఇదే విషయం హైకోర్టులో జరిగిన వాదన సందర్భంగా అసెంబ్లీలో చేసిన చట్టానికి గవర్నర్ ఆమోదం ఉందా అని రాష్ట్ర హైకోర్టు పదేపదే ప్రశ్నించింది అని ఒకవేళ గవర్నర్ గారి ఆమోదం కనుక ఉంటే ఈరోజు రాష్ట్ర హైకోర్టులో స్టే వచ్చేది కాదని అన్నారు.బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం ఎందుకు బాధ్యత తీసుకోవాలని తాము డిమాండ్ చేస్తున్నప్పటికీ బిజెపి నేతలు బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని పదేపదే బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించారాని, బిజెపి నేతలు రాష్ట్ర గవర్నర్ను కలిసి ఉంటే గవర్నర్ సానుకూల నిర్ణయం తీసుకునే వారనీ, బిజెపి ఇదేమి చేయకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని అనడం సిగ్గుచేటు అన్నారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలాడుతున్నాయని ఒక పార్టీపై ఇంకొక పార్టీ నెట్టు వేసుకుంటూ బీసీలను బలి పశువులు చేశారని వారు మండిపడ్డారు.అగ్రవర్ణాలు ఎలాంటి పోరాటాలు చేయకున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రబుత్వం బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చడానికి ఎందుకు నిరాకరిస్తున్నారని మండి పడ్డారు. రాబోవు రోజుల్లో బీసీ రిజర్వేషన్లే ధ్యేయంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుంబాల్ లక్ష్మణ్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు గుడిసె యాదగిరి మోహణాచారి,అబ్దుల్ అజీజ్ నారాయణ రావ్ రమేష్ వెంకట్ నాగభూషణం నర్సయ్య కొత్తపల్లి మల్లన్న,గైని రాజ్ ఎల్లయ్య ఈశ్వర్ బోలేశ్వర్ లక్ష్మణ్ నారాయణ,బాను తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన లేని ఉపాధ్యాయులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

**మంగపేట,మండల రిపోర్టర్- తులసి(శుభోదయం న్యూస్):**



కన్నాయిగూడెం మండలంలోని సమయపాలన లేకుండా వారు ఇష్టానుసారంగా ఉపాధ్యాయులు వస్తున్నారని.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ కన్నాయిగూడెం మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు పసర, ఏటూరు నాగారం ప్రాంతంలో నుంచి కన్నాయిగూడెం మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు విద్యాబోధన చెప్పటానికి సమయానికి రాక, పేద విద్యార్థులకు విద్యా పూర్తిస్థాయిలో అందడం లేదని వారు అంటున్నారు. మండల ప్రాంతంలో విద్యాబోధన చెప్పే ఉపాధ్యాయులు అదే మండలంలోని విద్యాబోధన పూర్తిస్థాయిలో చెప్పాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా మండలంలో ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదిలో పూర్తిస్థాయిలో వర్షం పడితే బిల్డింగు మొత్తం చమ్మ వస్తుందని ఏ సమయంలో కూలిపోతుందని విద్యార్థులకు నూతన బిల్డింగులు కూడా మంజూరు చేయాలని వారన్నారు. దాంతోపాటు పాఠశాలలో పూర్తిస్థాయిలో ఫ్యాన్లు, బాత్రూం లో పాఠ్యపుస్తకాలు లేక విద్యార్థులు చదువుకోలేని పరిస్థితి కనపడుతుంది.ఆ పాఠశాలలు విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

## మంగపేట మండల కేంద్రంలో బందుకు పిలుపునిచ్చిన బిసి రాష్ట్ర నాయకులు

**మంగపేట మండల, రిపోర్టర్- తులసి(శుభోదయం న్యూస్):**



ములుగు జిల్లా మంగపేట మండలంలో శుక్రవారం రోజున బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో, బీసీ రిజర్వేషన్ అమలు చేయాలనీ. మంగపేట మండల కేంద్రం లో బందుకు పిలుపునిచ్చిన బీసీ రాష్ట్ర నాయకులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు మంగపేట మండల కేంద్రం లో సంపూర్ణ బందు చేయడం జరిగినది.కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని 42 % రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ, ఎస్సి కుల సంఘాల నాయకులు, మంగపేట మండలం లోని దుకాణాలను బంద్ చేపించి నిరసన తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో గాదె శ్రీనివాస్ చారి బీసీ సంఘం మండల ఇంచార్జి, దంతానపెల్లి నరేందర్ పెరక సంఘం అధ్యక్షులు, కోడెల నరేష్ బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, కళల రాంబాబు ఓడబలిజ జిల్లా అధికార ప్రతినిధి, ఎర్రవుల రమేష్ ఓడబలిజ అధ్యక్షులు గుగ్గిళ్ల సురేష్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు, గగ్గురి మహేష్, ఓడబలిజ సంఘం నాయకులు దాగం శ్యామ్, బీసీ సంఘం నాయకులు తదితరులు పాలుగోన్నారు

## మృతుని కుటుంబానికి భరోసాగా నిలిచిన శ్రీ రామ కృష్ణ సేవ ట్రస్ట్

**మంగపేట మండల, రిపోర్టర్- తులసి(శుభోదయం న్యూస్):**



మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ లక్ష్మీ నరసాపూర్ లో నిరుపేద కుటుంబా నికి చెందిన కుర్సం వెంకన్న మృతి చెందగా శ్రీ రామ కృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ మృతుని కుటుం బాన్ని పరామర్శించి దశ దిన కర్మలకు రూ 5000/-ఆర్థిక అం దజేశారు.ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంట్రాక్ట్ కార్మికుల పోరాట ఫలితంగా బోనస్ మంజూరు

**తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్):**




సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కాంట్రాక్ట్ కార్మికులు ఐక్యంగా పోరాడిన ఫలితంగా ఈ ఏడాది బోనస్ ఇవ్వడానికి అధికారులు అంగీకరించినట్లు ఆలిండియా కంటోన్మెంట్ బోర్డ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యదర్శి పీటర్ దురైరాజు వెల్లడించారు. పికెట్ గార్డెన్‌లో జరిగిన యూనియన్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్మికులు ఐక్యంగా ఉంటేనే హక్కులు సాధ్యమవుతాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక విధానాల వలన కాంట్రాక్ట్ ఉద్యోగులు రెగ్యులరైజ్ కాలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, వార్షిక బోనస్ వంటి హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు విస్మరించితే భారీ స్థాయిలో పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. కంటోన్మెంట్ హెల్త్ సూపరింటెండెంట్ బి.దేవేందర్ మాట్లాడుతూ, సీఈవోతో జరిగిన చర్చలలో బోనస్ చెల్లింపునకు అంగీకారం లభించిందని తెలిపారు. యూనియన్ నేతలు ఎం.నరసింహ, ఆకుల మహేందర్, పరుశరాములు, బాలకృష్ణన్, పి.వెంకటయ్య, బొడ్డుపల్లి కిషన్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

